# అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 292 | వరంగల్ | మంగళవారం, 25 ఆగస్టు 2026 | పేజీలు: 08


## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- హెవీ వెహికల్స్ సిటీ బయట పార్క్ చేసేల చర్యలు తీసుకోవాలి
- రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా కనిపించాలి
- వెండింగ్ జోన్లకు స్థలాన్ని కేటాయించాలి




2

- రూ.1.90 కోట్ల విలువైన 380 కిలోల గంజాయి పట్టివేత
- దామెర, వర్ధన్నపేటల్లో వేర్వేరు దాడులతో స్మగ్లర్ల ఆటకట్టు
- అంతర్రాష్ట్ర ముఠాలకు చెందిన ముగ్గురు అరెస్టు
- ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా కేరళ, మహారాష్ట్ర, కర్ణాటకకు అక్రమ రవాణా
- గంజాయి నెట్‌వర్క్ మూలాలను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు

6





# గంజాయిపై ఉక్కుపాదం!



గంజాయి, ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు అడ్డుకట్ట వేసి.. యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కమిషనరేట్ పరిధిలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దామెర, వర్ధన్నపేట ప్రాంతాల్లో చేపట్టిన వేర్వేరు ఆపరేషన్లలో ఏకంగా 380 కిలోల గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. దీని విలువ సుమారు రూ.1.90 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మంగళవారం నాడు దామెర పోలీసులు 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అంతర్రాష్ట్ర స్మగ్లర్ నాగేశ్వర్‌రావును అరెస్టు చేయగా.. సోమవారం నాడు వర్ధన్నపేట వద్ద నార్కోటిక్స్ పోలీసులు 129 కిలోల గంజాయిని పట్టుకుని కేరళకు చెందిన స్మగ్లర్లు సాయుజ్, మాథ్యూలను అదుపులోకి తీసుకున్నారు. - అక్షరశక్తి, హన్మకొండక్రైం



మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు

# భూసేకరణను వేగవంతం చేయాలి



5

- ఫేజ్-2 కి వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలి
- ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలవాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# నేత్రదానం చేయండి.. చిరంజీవులు కండి




**అక్షరశక్తి,జయశంకర్ భూపాలపల్లి:** మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి అన్నారు. 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేత్రదానం ఒక కుటుంబ సంప్రదాయంగా మారాలని, నర్సింగ్ విద్యార్థులు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది ప్రజల్లో నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ పక్షోత్సవాల సందర్భంగా జనరల్ ఆసుపత్రిలో కంటి వైద్యులతో ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ మరణానంతరం కళ్లను కాల్చివేయకుండా నేత్రదానం చేసి ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సందీప్, డాక్టర్ రాహుల్, ఆప్తాలమిక్ అధికారి బూరుగు రవికుమార్, సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, హెచ్ఈవో మురళీధర్ రెడ్డి, జమాలుద్దీన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో నిర్వహించిన నేత్రదాన అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**అక్షరశక్తి, హనుమకొండ:** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న శనివారం వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ శ్రీమతి వి.బి. నిర్మలా గీతాంబ తెలిపారు. పరస్పర అంగీకారంతో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ వాహన ప్రమాద పరిహారం, వివాహ-కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్, చెక్ బౌన్స్, విద్యుత్, చిట్‌ఫండ్, ఇన్సూరెన్స్, ట్రాఫిక్ ఈచలాన్లు, ప్రీలిటిగేషన్ తదితర కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కక్షిదారులు తమ న్యాయవాదులతో కలిసి నేరుగా హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా గుర్తించిన రాజీపడదగిన పెండింగ్ కేసులకు సంబంధించి 2,410 మంది కక్షిదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వీటిలో 2,097 క్రిమినల్ కేసులు, 188 మోటార్ ఆక్సిడెంట్ కేసులు, 125 ఇతర సివిల్ కేసులు ఉన్నాయని, అదనంగా 1,120 బ్యాంకు ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కారానికి గుర్తించినట్లు వివరించారు. ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 11 వరకు మూడు బెంచీలతో ప్రీలోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, సాయంత్రం 5 గంటలలోపు కక్షిదారులు హాజరై కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- హెవీ వెహికల్స్ సిటీ బయట పార్క్ చేసేల చర్యలు తీసుకోవాలి
- రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా కనిపించాలి
- వెండింగ్ జోన్లకు స్థలాన్ని కేటాయించాలి



**అక్షరశక్తి, హనుమకొండ:** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనాలు శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్డు భద్రత సంబంధించి చేపట్టిన చర్యల గురించి ఆర్ అండ్ బి ఈఈ దేవిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ ప్రతీ వాహనదారులు రోడ్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు ప్రైవేట్ బస్సులు, టాక్సీ వాహనాలు రోడ్ల పక్కన నిలిపి ఉంచడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానంలో నిలిపేవిధంగా మున్సిపల్, కుడా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

**రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,**

రహదారులపై హద్దులకు సంబంధించి లైన్ మార్కింగ్ స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయకుండా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు బాధితుల ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో సమీప ఆసుపత్రులను గుర్తించి అక్కడికి తరలించే విధంగా అత్యవసర వాహనాల డ్రైవర్లకు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి త్వరగా క్షతగాత్రులను వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి హాస్పిటల్స్‌కు తరలించేలా మ్యాపింగ్ చేయాలన్నారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్ పర్తి చెరువు కట్ట వద్ద రహదారి వెడల్పు చేయడం జరిగిందని, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని, పోతన నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

రోడ్డును ఆనుకుని హెవీ వెహికల్స్, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలు పార్కు చేసి ఉంటున్నాయని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నగరంలో ఫుట్ పాత్‌లను ఆక్రమించడంతో.... పాదాచారులకి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలని సూచించారు. స్ట్రీట్ వెండర్స్ ఎక్కడపడితే అక్కడ విక్రయాలు చేయకుండా, స్ట్రీట్ వెండింగ్ జోన్లలోనే విక్రయాలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. గణపతి విగ్రహాలు ప్రధాన రహదారుల పక్కన కాకుండా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఖాళీ మైదానంలో క్రయ విక్రయాలు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్. రవి,శేషాద్రి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జాతీయ రహదారుల శాఖవరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బీ ఎన్హెచ్ ఈఈ కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, రవాణా, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు జర్నలిస్టులకు జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ అవార్డులు




**అక్షరశక్తి,హనుమకొండ:** ప్రముఖ ఫోటో జర్నలిస్ట్ వీరగోని హరీష్‌తో పాటు గోకారాపు శ్యామ్ కుమార్ కు ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ అవార్డులు లభించాయి. ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో హరీష్, శ్యామ్ కుమార్ అవార్డును అందుకున్నారు. వరంగల్ ఫోటో జర్నలిస్ట్‌లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వీరికి ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు-2025'ను మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు అభినందించారు. ఫోటోగ్రఫీ రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# రూ. 1.25 కోట్ల గంజాయి పట్టివేత

- అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేసిన దామెర పోలీసులు
- సుమారు 1 కోటి 25లక్షల విలువగల 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, 9వేల రూపాయల నగదు,ఒక సెల్‌ఫోన్ స్వాధీనం



**అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, వారి బంగారు భవిష్యత్తును కాపాడటంతో పాటు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయాలకు పాల్పడే వారిని నియంత్రించి గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్ అధ్వర్యంలో దామెర పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుత్ను నిందితుడుని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా గంజాయి కోనుగోలు, విక్రయాలకు సంబంధించి కీలక వివరాలను వెలుగులోకి వచ్చాయి. ముదిగొండ నాగేశ్వర్ రావు, వయస్సు 55, పులుకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిందితుడు తనకు వున్న నెట్‌వర్క్ ద్వారా ఒడిషా రాష్ట్రానికి చెందిన రమేష్ మరియు సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక, అంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి నిందితులు ఉర్దు, రాందాస్ శేషరావు బీరదార్, అక్లీం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, నునావత్ రాజుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయించినట్లుగా ప్రాధమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు పట్టుబడిన నిందితుడు ఇచ్చిన సమాచారం పోలీసులు అతని ఇంటి నుండి సుమారు భారీ మొత్తంలో సుమారు 1కోటి 25లక్షల రూపాయల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకోబడింది. దీనికి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో పాటు పోలీసులకు పట్టు బడిన నిందితుడు నాగ్వేశ్వర్ రావు నుండి గంజాయి కోనుగోలు చేసిన మిగితా రాష్ట్రాలకు చెందిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. మత్తు పదార్థాల అక్రమ రవాణాతో పాటు వినియోగంపై తెలంగాణ పోలీస్ విభాగం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవడంతో పాటు, విక్రయదారులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాము. మత్తు పదార్థాల కట్టిడికై ప్రజలు సైతం వంతు సహకారం అందించాలని ప్రధానంగా ఎవరైన గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. గంజాయి స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్.వ వీరభద్రరావు, శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్, పరకాల ఎస్.ఐ రఘుపతితో పాటు ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్ళను సీపీ అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**అక్షరశక్తి,వరంగల్:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. వృక్ష సంపద తగ్గడం వల్ల వాతావరణ మార్పులు, వర్షాల ప్రభావం ఏర్పడుతున్నాయని, మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందని, లక్ష్యానికి అనుగుణంగా విస్తృతంగా మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని అన్ని శాఖల సమన్వయంతో పూర్తి చేస్తామని వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్యాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**అక్షరశక్తి, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు వార్షిక తనిఖీల్లో భాగంగా చిట్యాల సర్కిల్ ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారికి సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, అనంతరం వన మహోత్సవంలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటారు. స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణతో పాటు పెండింగ్ కేసులు, CCTNS నమోదు, బ్లూ కోల్ట్ వాహనాల స్పందన, సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ గారు సమీక్షించారు. స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, లోపాలు ఉన్న కెమెరాలను వెంటనే మరమ్మతు చేయించాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు CCTNSలో నవీకరించాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజలకు స్నేహపూర్వకంగా, పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# టీ ఈ జేఏసీ పోరాటానికి సంపూర్ణ మద్దతు

మంద కృష్ణ



**అక్షరశక్తి, హనుమకొండ:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి MRPS వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ నాయకత్వంలో టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి వారు నిర్వహించిన పోరాటానికి మద్దతు తెలిపి వారిని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27 మరియు సెప్టెంబర్ 1 సెప్టెంబర్ 10న జరిగే జరిగే పోరాట కార్యక్రమాలను వివరించి వారి మద్దతు కోరగా వారు తప్పక మీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని మీ పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ హనుమకొండ జిల్లా పక్షాన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, హోసింగ్ సొసైటీ డైరెక్టర్ అశోక్ ,రాజేష్ ఖన్నా,కలకోట్ల భరత్,రాజీవ్, ప్రణయ్, పృధ్వి, అశోక్, సుధాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.పి. మండల్ జయంతి



**అక్షరశక్తి,హనుమకొండ:** బి.పి. మండల్ జయంతి వేడుకలను బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల బాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి.పి. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాస్కర్ మాట్లాడుతూ బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతికి బి.పి. మండల్ విశేష కృషి చేశారని, వెనుకబడిన తరగతులకు రాజ్యాంగబద్ధ హక్కులు, రిజర్వేషన్లు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఐక్యంగా పోరాడాలని బాస్కర్ పిలుపునిచ్చారు. మండల్ ఆశయాల సాధనకు బీసీ ఆజాది ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జినుకల లక్ష్మణరావు, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శివతో పాటు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జితేందర్‌కు ఇస్రో అవార్డు

**అక్షరశక్తి, హనుమకొండ:** హైదరాబాద్‌లోని జి.పి. బిర్లా ఆర్కియాలజీ, ఆస్ట్రానామికల్, సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ జితేందర్ మూడవ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మంగళవారం డాక్టర్ జితేందర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీలో బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని, అధ్యాపకుల ప్రతిభ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## జానపద సంస్కృతిపై చేసిన కృషికి ప్రత్యేక గుర్తింపు

- జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న..
- జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారానికి ఎంపికైన పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బానని సురేష్ కు ఘన సన్మానం

**అక్షరశక్తి, వరంగల్:** జానపద సంస్కృతిపై చేసిన కృషికి ప్రత్యేక గుర్తింపు లభించిందని నురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న అన్నారు. ఈ మేరకు 2025 సంవత్సరానికి గాను జానపద సాహిత్య పరిషత్ హైదరాబాద్ వారు ప్రదానం చేసే జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారానికి వరంగల్ లోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బానని నురేష్ ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ హంటర్ రోడ్ లోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో జరిగిన కార్యక్రమంలో పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న, సిబ్బంది బానని నురేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ నందర్భంగా ఆచార్య గడ్డం వెంకన్న మాట్లాడుతూ బానని నురేష్ జానపదులపై 25కు పైగా వ్యాసాలు రాసారని, జానపద సాహిత్య అధ్యయనానికి ప్రత్యేక గౌరవం లభించడం ఆయన కృషి ఎంతో దోహదపడిందని అభినందించారు. బానని సురేష్ మాట్లాడుతూ జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారానికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, డాక్టర్ గంపా నతీష్, పరిశోధకుడు సోనబోయిన సతీష్ మాట్లాడుతూ బానని సురేష్ కనుమరుగవుతున్న జానపద కళారూపాలను వెలికితీసి, జానపద ప్రజల జీవన విధానం, సంస్కృతి, చరిత్రను ప్రత్యక్షంగా సేకరించి తెలియజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ ఆలీఖాన్, సిబ్బంది బుక్ బేరర్ సిద్దోజు నునంద, ఆంజనేయులు, ఆశోక్, కస్తూరిబాయి, సులోచన, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ నూతన అభివృద్ధి అధికారిగా ఆచార్య వై. వెంకయ్య

**అక్షరశక్తి, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ నూతన అభివృద్ధి అధికారిగా జంతుశాస్త్ర విభాగ ఆచార్యులు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను ఆచార్య వై. వెంకయ్య వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు. ఆయన ప్రస్తుత అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆచార్య వై. వెంకయ్య గతంలో జంతుశాస్త్ర విభాగాధిపతిగా, పాఠ్య ప్రణాళికల సంఘ అధ్యక్షులుగా, హాస్టల్ డైరెక్టర్‌గా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా తదితర కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆచార్య వై. వెంకయ్యను విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# నీట్–పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి



**అక్షరశక్తి, హైద్రాబాద్:** ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ -పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్ -పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి సీపీ శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ -పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు.

**పర్యాటకం పై మరింత ఫోకస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎస్ సూచించారు. ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాల పరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.
స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, డిఆర్వో శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి





**అక్షరశక్తి, హైద్రాబాద్:** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస చర్యలు, అటవీ అనుమతులు, భూబాధితులకు పరిహారం చెల్లింపుల పురోగతిపై నీటిపారుదల, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం అన్నీ జిల్లాల కలెక్టర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జలసౌధలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా వారీగా ప్రత్యక్షంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులు, పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులపై సమగ్రంగా సమీక్షించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రాజెక్టుల వారీగా, జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక శాఖ నుంచి కలెక్టర్ల PD ఖాతాలకు జమ అయిన నిధులు, భూబాధితులు, అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే చెల్లించిన పరిహారం వివరాలను సమీక్షించారు. కలెక్టర్ల PD ఖాతాల్లో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ చెల్లింపులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను గుర్తించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి భూబాధితుడికి పరిహారం సకాలంలో అందేలా స్పష్టమైన గడువుతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, అటవీ అనుమతుల విషయంలో శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి తెలిపారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రాజెక్టుల పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి హనుమకొండ జిల్లాలో 647 ఎకరాల భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలియజేశారు. భూసేకరణకు సంబంధించిన అవార్డుల ప్రక్రియ కూడా కొనసాగుతున్నదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజ అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, గౌరవెల్లి ప్రాజెక్టు డీఈ చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు

# భూసేకరణను వేగవంతం చేయాలి

- ఫేజ్-2 కి వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలి
- ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలవాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**అక్షరశక్తి, హైదరాబాద్ :** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు కోసం అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్పష్టమైన విధానం రూపొందించాలని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌పై ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ఫేజ్ 2 కి వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని చెప్పారు. భూసేకరణ ప్రక్రియలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని అన్నారు. ఇందులో న్యాయపరమైన ఎలాంటి చిక్కులు రాకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. మూసీ రివర్‌ఫ్రంట్‌లో భాగంగా చేపట్టే ప్రాజెక్టులకు అతి తక్కువ వడ్డీకి రుణ సదుపాయాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని, అలాగే టీడీఆర్‌లు జారీ చేసే విషయంలో కూడా ప్రతి వారం సమీక్షించాలని చెప్పారు. గండిపేట మంచిరేవుల సమీపంలోని ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తక్షణం టెండర్లు పిలవాలని ఆదేశించారు. అలాగే, కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ, జేఎండీ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిగా డాక్టర్ టి. శాస్త్రి నియామకం



**అక్షరశక్తి, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిగా బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ టి. శాస్త్రి నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను డాక్టర్ టి. శాస్త్రి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు. ఆయన ప్రస్తుత స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. డాక్టర్ టి. శాస్త్రి 2010లో కాకతీయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. గతంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బయోటెక్నాలజీ విభాగ ఇన్‌చార్జిగా, హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా, బయోటెక్నాలజీ విభాగ పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులుగా, విభాగాధిపతిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఫారిన్ రిలేషన్స్ ఆఫీసర్‌గా, బయోటెక్నాలజీ విభాగ పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులుగా, విభాగాధిపతిగా, సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్ అండ్ అలైడ్ డిసిప్లిన్స్ అదనపు సంచాలకులుగా సేవలందిస్తున్నారు. 2016-17లో పోస్ట్‌డాక్టరల్ పరిశోధనలో భాగంగా అమెరికాలోని మిసిసిపీ విశ్వవిద్యాలయంలో పరిశోధనలు నిర్వహించారు. ఇప్పటివరకు 57 అంతర్జాతీయ, 20 జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించారు. సుమారు రూ.5 కోట్ల విలువైన నాలుగు మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులను పూర్తి చేశారు. ఆరుగురు పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పర్యవేక్షకులుగా మార్గనిర్దేశం చేసి వారి పరిశోధనలను విజయవంతంగా పూర్తి చేయించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా కూడా కొనసాగుతున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ టి. శాస్త్రిని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో మోసం..

## నిందితుడి అరెస్ట్




**అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్:** నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఆహార సరఫరా అవకాశాల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న అంతర్‌జిల్లా సైబర్ నిందితుడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించి బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 23 కేసులు, మరో 6 సైబర్ ఫిర్యాదుల్లో నిందితుడి ప్రమేయం గుర్తించారు. మొత్తం రూ.36.99 లక్షల మోసం జరగగా, రూ.13.09 లక్షలను పోలీసులు హోల్డ్ చేశారు. నిందితుడు హాస్టల్ బోర్డులపై ఉన్న ఫోన్ నంబర్లను సేకరించి, వివిధ మొబైల్ నంబర్లతో యజమానులను సంప్రదించేవాడు. తాను ప్రముఖ కంపెనీ ఉద్యోగినని లేదా ప్రతినిధినని చెప్పి క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించేవాడు. అనంతరం అగ్రిమెంట్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, క్యాటరింగ్ సామగ్రి కొనుగోలు తదితర ఖర్చుల పేరుతో బ్యాంకు ఖాతాలు, యూపీఐల ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుని, అనంతరం ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేవాడు. ఇతరుల యూపీఐ ఖాతాలను కూడా ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. వసూలు చేసిన డబ్బులో కొంత వ్యక్తిగత అవసరాలకు, మరికొంత ఆన్‌లైన్ గేమింగ్‌కు వినియోగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో 10 కేసుల్లో, ఖమ్మం, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల్లో మరో 7 కేసుల్లో నిందితుడి ప్రమేయం గుర్తించారు. నమోదైన కేసుల్లో రూ.33.33 లక్షల నష్టం జరగగా, రూ.12.40 లక్షలు హోల్డ్ చేశారు. అదనంగా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో నమోదైన 6 ఫిర్యాదుల్లో రూ.3.65 లక్షల నష్టం జరగగా, రూ.68,430 హోల్డ్ చేశారు. నిందితుడిని మహమ్మద్ షబ్బీర్ అలియాస్ కిరణ్ కుమార్ అలియాస్ శ్రీకాంత్ రెడ్డి అలియాస్ నర్సింహారెడ్డి (44) గా గుర్తించారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఇతను ప్రస్తుతం హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌లో నివసిస్తూ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. నిందితుడి నుంచి 3 మొబైల్ ఫోన్లు, 3 సిమ్ కార్డులు, 2 బ్యాంకు పాస్‌బుక్స్, చెక్‌బుక్, 2 ఏటీఎం కార్డులు, డైరీ తదితరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. క్యాటరింగ్, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాల పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీల విషయంలో వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని, సైబర్ మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, సందేశాలు, చెల్లింపు రసీదులు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని తెలిపారు.

## ప్రమోషన్లలో పాత రోస్టర్‌నే కొనసాగించాలి

- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ నేతలు
- ట్రాన్స్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం



అక్షరశక్తి, హైదరాబాద్: సంస్థలో ప్రమోషన్లు, సీనియారిటీ నిర్ణయించే విషయంలో దశాబ్దాలుగా అమలవుతున్న పాత రోస్టర్ విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ట్రాన్స్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణభాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సంస్థలో ప్రమోషన్లకు సంబంధించి గతంలో సీనియారిటీ అంశంలో రోస్టర్ విధానం అమలులో ఉండేదని సంఘం ప్రతినిధులు తెలిపారు. అయితే ఇటీవల అందుకు భిన్నంగా మెరిట్ కమ్ సీనియారిటీ విధానాన్ని అవలంబించడం వల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సీనియారిటీ, ప్రమోషన్ల విషయంలో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రమోషన్లు, సీనియారిటీ నిర్ణయించే ప్రక్రియలో గతంలో అమలైన రోస్టర్ విధానాన్నే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కృష్ణభాస్కర్ సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ ఆరేపల్లి మోహన్, రాష్ట్ర కార్యదర్శి బక్క దానయ్య, సంఘం నాయకులు పి. రామస్వామి, జిల్లా శంకర్, కుమారస్వామి, జడల రవి, రాంబాబు, బక్కెల్లి రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సర్పంచుల సన్మానం





**అక్షరశక్తి, గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తుంగతుర్తి లక్ష్మీ నరసింహ శాస్త్రి ( టీవీఎల్ ఎల్ ) సోమవారం రోజు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ గారు. గూడూరు ఉప సర్పంచ్ చంటి స్వామి. బొల్లెపల్లి సర్పంచ్ బానోత్ మహేష్.అయోధ్య పురం సర్పంచ్ సుహాసిని అభిరామ్. మరి మిట్ట సర్పంచ్ పూర్ణచందర్. పొనుగోడు సర్పంచ్ మమతా భాస్కర్. చక్రు తండా సర్పంచ్ సుజాత శంకర్. గాజుల గట్టు సర్పంచ్ బట్టు మౌనిక సుధీర్. కొల్లాపురం సర్పంచ్ సత్యమ్మ బాసు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టా వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. జిల్లా సహాయ కార్యదర్శి వీరస్వామి. మదనాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు లింగాల యాదవ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం వెంకన్న. బుర్ర జోగయ్య. వార్డు మెంబర్ గార్లపాటి శిరీష రాజేష్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రామచంద్రు.తంగళ్ళపల్లి సునీల్. పేరాల సురేందర్. పంజరబోయిన శ్రీను. టౌన్ యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయిపై ఉక్కుపాదం!

రూ.1.90 కోట్ల విలువైన 380 కిలోల గంజాయి పట్టివేత

దామెర, వర్ధన్నపేటల్లో వేర్వేరు దాడులతో స్మగ్లర్ల ఆటకట్టు

అంతర్రాష్ట్ర ముఠాలకు చెందిన ముగ్గురు అరెస్టు

ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా కేరళ, మహారాష్ట్ర, కర్ణాటకకు అక్రమ రవాణా

గంజాయి నెట్‌వర్క్ మూలాలను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు

**అక్షరశక్తి, హన్మకొండక్రైం :** గంజాయి, ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు అడ్డుకట్ట వేసి.. యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కమిషనరేట్ పరిధిలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దామెర, వర్ధన్నపేట ప్రాంతాల్లో చేపట్టిన వేర్వేరు ఆపరేషన్లలో ఏకంగా 380 కిలోల గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. దీని విలువ సుమారు రూ.1.90 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మంగళవారం నాడు దామెర పోలీసులు 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ నాగేశ్వర్‌రావును అరెస్టు చేయగా.. సోమవారం నాడు వర్ధన్నపేట వద్ద నార్కోటిక్స్ పోలీసులు 129 కిలోల గంజాయిని పట్టు



కుని కేరళకు చెందిన స్మగ్లర్లు సాయుజ్, మాథ్యూలను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి పలు రాష్ట్రాలకు తరలిస్తున్న అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ గుట్టును పోలీసులు రట్టు చేశారు. పరారీలో ఉన్న కీలక నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.



## పీజీ రెండో సెమిస్టర్ పరీక్ష వాయిదా

**అక్షరశక్తి, కేయూ క్యాంపస్ :** తెలంగాణ హైకోర్టు ప్రాసెస్ సర్వర్ పరీక్షల నేపథ్యంలో ఆగస్టు 29న నిర్వహించాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ రెండో సెమిస్టర్ పరీక్షను వాయిదా వేసి సెప్టెంబర్ 2న నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా పీజీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. వాయిదా పడిన పరీక్షకు సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష సమయాల్లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఈ మార్పును గమనించి సహకరించాలని పరీక్షల నియంత్రణ అధికారి సూచించారు. పరీక్షలకు సంబంధించిన మరిన్ని వివరాలను కాకతీయ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.kakatiya.ac.in లో పొందవచ్చని తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ వెంకన్నను కలిసిన రతన్ సింగ్.



**అక్షరశక్తి, వరంగల్:** గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నను. ఆయన చిన్ననాటి మిత్రుడు. ఎంజీఎం హాస్పిటల్ లో ప్రముఖ ఆడియాలజిస్ట్ పోరిక రతన్ సింగ్ బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## రైతాంగ ఉద్యమ నేత మల్లారెడ్డికి ఘన నివాళులు

**అక్షరశక్తి, వరంగల్ :** కమ్యూనిస్టు పార్టీ తొలితరం నాయకుడు, రైతు సంఘం ఆలిండియా ఉపాధ్యక్షులు, రైతాంగ ఉద్యమాల నాయకుడు, అలుపెరుగని పోరాటాల ధీరుడు, అమరుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి భౌతిక గాయానికి హైదరాబాదులోని ఎంబిభవన్లో తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాండమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమ రామమూర్తి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, సంఘ కోశాధికారి సిర్ల రవీందర్ ఇంకా సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.



GUEST COLUMN

# ఏఐ కోసం మానవ జ్ఞానానికి అంతమా?

## పుస్తకాన్ని స్కాన్ చేసి నాశనం చేయడం న్యాయమేనా?

మనిషి వేల సంవత్సరాలుగా సంపాదించిన జ్ఞానాన్ని తరతరాలకు అందించిన అత్యంత గొప్ప సాధనాల్లో పుస్తకం ఒకటి. ఒక తరం ఆలోచనలను మరొక తరానికి, ఒక నాగరికత అనుభవాలను మరో నాగరికతకు, ఒక శాస్త్రవేత్త పరిశోధనను భవిష్యత్ పరిశోధకులకు అందించిన భౌతిక వంతెన పుస్తకం. అలాంటి పుస్తకాలను కృత్రిమ మేధస్సు శిక్షణ కోసం స్కాన్ చేసి, ఆ తర్వాత భౌతిక ప్రతులను నాశనం చేస్తున్నారనే వార్తలు ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

ఇది కేవలం పాత పుస్తకాలను పారవేయడం అనే చిన్న విషయం కాదు. ఇది మనిషి సృష్టించిన జ్ఞానాన్ని ఎవరు సంరక్షించాలి, ఎవరు నియంత్రించాలి, భవిష్యత్ తరాలకు దాన్ని ఏ రూపంలో అందించాలి అనే అత్యంత తీవ్రమైన ప్రశ్న.

**అమెరికాలో ఏం జరుగుతోంది?**

ఇటీవల అమెరికాలో పాత, అరుదైన పుస్తకాల కొనుగోళ్లు భారీగా పెరిగినట్లు పుస్తక వ్యాపారులు చెబుతున్నారు. పెద్ద సంఖ్యలో పుస్తకాలను ఒకేసారి కొనుగోలు చేస్తున్న గుర్తుతెలియని కొనుగోలుదారులు వాటిని అధిక వేగంతో స్కాన్ చేసి, పుస్తకాల వెన్నెముకలను కత్తిరించి, చివరకు భౌతిక ప్రతులను నాశనం చేస్తున్నారనే పరిశోధనలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని సందర్భాల్లో వేలాది పుస్తకాలు ఒకేసారి కొనుగోలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**ఇది నిజమేనా?**

అవును ఇది పూర్తిగా ఊహాజనిత విషయం ఎంత మాత్రం కాదు. ఆంత్రోపిక్ అనే ఏఐ సంస్థకు సంబంధించిన న్యాయ పత్రాల్లో బయటపడిన వివరాల ప్రకారం, “ప్రాజెక్ట్ పనామా” పేరుతో లక్షలాది పుస్తకాలను కొనుగోలు చేసి, వాటి బైండింగ్ తొలగించి, స్కాన్ చేసి, అనంతరం "భౌతిక ప్రతులను పారవేసే" విధానం అమలు చేసినట్లు వెల్లడైంది. ఒక అంతర్గత ప్రణాళికలో ప్రపంచంలోని అన్ని పుస్తకాలను “విధ్వంసాత్మకంగా స్కాన్” చేయాలనే లక్ష్యం ఉన్నట్లు కూడా నివేదికలు పేర్కొన్నాయి.



- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

ramkishore.1504@gmail.com

**అయితే ఈ నేరానికి బాధ్యులు ఎవరు?**

ఇక్కడ నేను ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నాను. “ఏఐకి పుస్తకాలను నాశనం చేయాలనే ఉద్దేశం ఉంది” అని చెప్పడం సరైనది కాదు. ఏఐకి స్వతంత్రంగా అలాంటి కోరికలు, ఉద్దేశాలు ఉండవు. ఇలాంటి అజ్ఞానపు నిర్ణయాలు తీసుకునేది మనిషే.ఈ విషయంలో ఏఐ నుంచి నిందించటం తగదు. ఏఐ సంస్థలు తమ మోడళ్లకు అత్యధిక నాణ్యత కలిగిన, మానవులు స్వయంగా రచించిన, విస్తృతమైన డేటా కావాలనే కారణంతో ఏఐ శిక్షణ కోసం ఇలాంటి పద్ధతులను ఎంచుకుంటున్నారు. అయితే ప్రశ్న అక్కడితో ముగిసిపోదు. ఏఐ కోసం డేటా కావడం ఒక అవసరం కావచ్చు. కానీ ఆ అవసరం కోసం మానవ జ్ఞానానికి సంబంధించిన భౌతిక ఆధారాలను నాశనం చేయడం నైతికంగా ఎంత మాత్రం సమర్థించ లేము.

**సాధారణంగా అలా ఎప్పటికీ చేయకూడదు**

ఒక పుస్తకాన్ని స్కాన్ చేస్తే దానిలోని అక్షరాలు, పదాలు, వాక్యాలు, అధ్యాయాలు డిజిటల్ రూపంలోకి వస్తాయి. కానీ పుస్తకం కేవలం దాని పాఠ్య సమాచారం మాత్రమే కాదు. దాని కాగితం, ముద్రణా విధానం, అక్షరాల రూపం, ముఖచిత్రం, బైండింగ్, ప్రచురణకర్త వివరాలు, రచయిత సంతకం, పాఠకుల చేతిరాత గమనికలు, పాత ముద్రలు, అంకితాలు, పేజీలపై కాలం వేసిన ముద్ర...ఇవన్నీ భవిష్యత్ చరిత్రకారుడికి, గ్రంథపాలకుడికి, పరిశోధకుడికి సమాచారమే.

ఒక డిజిటల్ ఫైల్ పుస్తకంలోని “విషయాన్ని” భద్రపరచవచ్చు. కానీ అసలు పుస్తకం దాని “చరిత్రను” కూడా భద్రపరుస్తుంది.

అందుకే స్కానింగ్‌కు నేను వ్యతిరేకిని కాదు. నిజానికి డిజిటైజేషన్ మానవ జ్ఞాన సంరక్షణలో గొప్ప విప్లవం. ప్రపంచంలోని ఏ మూలలో ఉన్న పరిశోధకుడైనా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రంథాన్ని కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా చదవగలగడం అపూర్వమైన ప్రయోజనం. యునెస్కో కూడా డిజిటైజేషన్‌ను డాక్యుమెంటరీ వారసత్వాన్ని కాపాడటానికి, దానికి ప్రపంచవ్యాప్త ప్రాప్యత కల్పించడానికి కీలకమైన సాధనంగా ఉపయోగిస్తోంది. యునెస్కో తన ఆర్కైవ్‌లలో లక్షలాది పేజీలను డిజిటైజ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తోంది. కానీ యునెస్కో చెప్పే మరో ముఖ్యమైన విషయం మనం మరచిపోకూడదు. డిజిటల్ వారసత్వం కూడా శాశ్వతమైనది కాదు. డిజిటల్ ఫైళ్లు, స్టోరేజ్ పరికరాలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్—అన్నీ కాలక్రమంలో మారిపోతాయి. డిజిటల్ పదార్థాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే నిరంతర నిర్వహణ, మైగ్రేషన్, భద్రత అవసరం.

అంటే ఒక పుస్తకాన్ని కాల్చి లేదా తుక్కుతుక్కు చేసి, “దాని సమాచారం సర్వర్‌లో ఉంది కదా!” అని చెప్పడం అంత సులభమైన విషయం కాదు. ఎందుకంటే సర్వర్ కూడా మనిషి సృష్టించిన వ్యవస్థే. అది శాశ్వతం కాదు. ఒక సంస్థ మూసివేయవచ్చు. ఒక డేటా సెంటర్ దెబ్బతినవచ్చు. ఫైల్ ఫార్మాట్ భవిష్యత్తులో చదవలేనిదిగా మారవచ్చు. యాజమాన్యం మారవచ్చు. ఒక సంస్థ డిజిటల్ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేయవచ్చు. అప్పుడు ఒక ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. మానవజాతి సృష్టించిన జ్ఞానం భౌతిక ప్రపంచం నుంచి కనుమరుగై, కొద్దిమంది ప్రైవేట్ సంస్థల సర్వర్లలో మాత్రమే మిగిలిపోవచ్చు.

**ఇది మానవాళికి అత్యంత ఆందోళన కలిగించే అంశం:**

జ్ఞానం ఎప్పుడూ మానవాళి ఉమ్మడి సంపదగా అభివృద్ధి చెందింది. ఒక శాస్త్రవేత్త మరొకరి పరిశోధనపై ఆధారపడ్డాడు. ఒక రచయిత పూర్వ రచయితల నుంచి ప్రేరణ పొందాడు. ఒక తరం అనుభవం మరొక తరానికి పుస్తకాల ద్వారా చేరింది. ఈ నిరంతర జ్ఞాన పరంపరే మానవ నాగరికత పురోగతికి పునాది.

ఇప్పుడు అదే జ్ఞానం ఏఐ మోడళ్లకు శిక్షణ డేటాగా మారుతున్నప్పుడు, దాన్ని సేకరించే సంస్థలు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి: మీరు మానవజాతి సృష్టించిన జ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారా, లేక దాన్ని క్రమంగా మీ స్వంత ప్రైవేట్ మేధో సంపదగా మార్చుకుంటున్నారా? దానికోసం పుస్తకం లేదా డాక్యుమెంట్ ఒరిజినల్ స్వరూపాన్ని మార్చి వేస్తున్నారా?

**ఇది ఏఐ వ్యతిరేక ప్రశ్న కాదు. ఇది ఏఐ అభివృద్ధి ఏ దిశలో సాగాలి అనే ప్రశ్న.**

ఏఐ నిజంగా మానవాళికి ఉపయోగపడే సాంకేతికత అయితే, అది మనిషి సృష్టించిన జ్ఞానాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలి. ఒక పుస్తకం ఒక దేశంలోని గ్రంథాలయంలో దుమ్ముపట్టకుండా, ప్రపంచంలోని ప్రతి విద్యార్థికి అందుబాటులోకి రావాలి. ఒక అరుదైన పరిశోధనను ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాకుండా ప్రపంచ పరిశోధకులు ఉపయోగించగలగాలి. ఇది ఏఐ సాధించగలిగిన గొప్ప మానవతా ప్రయోజనం.

**కానీ, అందుకు పుస్తకాన్ని నాశనం చేయాల్సిన అవసరం ఏముంది?**

స్కానింగ్‌కు అనేక విధానాలు ఉన్నాయి. పుస్తకాన్ని కోయకుండా, దెబ్బతీయకుండా స్కాన్ చేసే సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. యునెస్కో వంటి సంస్థలు భౌతిక వారసత్వాన్ని సంరక్షిస్తూనే డిజిటైజేషన్ ద్వారా ప్రాప్యతను విస్తరించే విధానాన్ని అనుసరిస్తున్నాయి.

అయితే వ్యాపార పరంగా చూసినప్పుడు కథ వేరుగా కనిపిస్తుంది. పుస్తకాన్ని విడదీసి అధిక వేగంతో స్కాన్ చేయడం వేగంగా, చౌకగా ఉండవచ్చు. ఏఐ సంస్థలకు కోట్లాది పేజీల డేటా కావాలంటే ప్రతి పుస్తకాన్ని జాగ్రత్తగా సంరక్షిస్తూ స్కాన్ చేయడం ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ కావచ్చు. కానీ చౌకగా ఉండటం ఒక పని నైతికంగా సరైనదని నిరూపించదు.

మరొక ప్రశ్న కూడా ఇక్కడ ఎదురవుతోంది. ఈ పుస్తకాలను కొనుగోలు చేసే సంస్థకు చట్టపరంగా ఆ భౌతిక ప్రతిని నాశనం చేసే హక్కు ఉండవచ్చు. కానీ చట్టబద్ధమైనది ప్రతిసారీ నైతికమైనదేనా?ఈ రెండు ప్రశ్నలను మనం కలపకూడదు.

ఒక వ్యక్తి తన సొంత పుస్తకాన్ని నాశనం చేసుకోవచ్చు. కానీ అరుదైన పుస్తకాలు, చారిత్రక పత్రాలు, ఒకే ఒక్క ప్రతిగా మిగిలిన గ్రంథాలు, సాంస్కృతిక వారసత్వానికి చెందిన వస్తువులు మాత్రం వ్యక్తిగత ఆస్తి అనే పరిమితికి మించి సామూహిక విలువను కలిగి ఉంటాయి.

ఇక్కడ ప్రభుత్వాలు, జాతీయ గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయాలు, ఆర్కైవ్‌లు, ప్రచురణకర్తలు, ఏఐ సంస్థలు కలిసి ఒక అంతర్జాతీయ నైతిక ప్రమాణాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

**“డిజిటైజ్ చేయండి—కానీ అరుదైన భౌతిక జ్ఞానాన్ని నాశనం చేయవద్దు.” అది కనీస ప్రమాణం కావాలి.**

మనకు మరింత ముఖ్యమైన భయం మరొకటి కూడా ఉంది. రేపు మన పిల్లలు, మన మనవళ్లు “ఇరవయ్యో శతాబ్దపు పుస్తకాలు ఎక్కడ ఉన్నాయి?” అని అడిగితే, మనం “అన్నీ స్కాన్ చేసి ఏఐ సర్వర్లలో పెట్టేశాం” అని చెప్పాల్సిన పరిస్థితి రాకూడదు. ఎందుకంటే ఆ సర్వర్లు ఎవరివో?, వాటిని ఎవరు నియంత్రిస్తారో?, భవిష్యత్తులో ప్రజలకు వాటిపై ఎంత హక్కు ఉంటుందో ? మనకే కాదు ఎవరికీ తెలియదు.

"మనిషి తన జ్ఞానాన్ని కేవలం యంత్రాలకు అప్పగించకూడదు. యంత్రాలు జ్ఞానానికి సేవకులుగా ఉండాలి; జ్ఞానానికి యజమానులుగా మారకూడదు".

అందుకే నా దృష్టిలో మనం ఏఐకి వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం లేదు. ఏఐని మరింత మానవీయంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉపయోగించే విధానాన్ని కోరాలి.

పుస్తకాన్ని డిజిటల్ రూపంలోకి మార్చడం మానవ జ్ఞానానికి రెండో జీవితం ఇవ్వడం. కానీ స్కాన్ చేసిన తర్వాత అసలైన పుస్తకాన్ని నాశనం చేయడం... ప్రత్యేకించి అరుదైన, చారిత్రక గ్రంథాలు, భర్తీ చేయలేని రాతి ప్రతులను, డైరీలను, తాళపత్ర గ్రంథాలను, అరుదైన పుస్తకాలను...ఇలా నాశనం చేస్తే...మానవ జ్ఞానానికి ఒక తరం తర్వాత కోలుకోలేని నష్టాన్ని కలిగించే చర్య కావచ్చు.

మన దృష్టిలో సరైన సూత్రం ఒక్కటే: “స్కాన్ చేసి సంరక్షించాలి; స్కాన్ చేసి నాశనం చేయకూడదు.”

ఏఐ మానవ జ్ఞానాన్ని మింగే సాంకేతిక భూతంగా కాకుండా, మానవ జ్ఞానాన్ని మరింత మందికి పంచే సాంకేతిక పరిజ్ఞానంగా నిలవాలి. ఎందుకంటే పుస్తకాలు అంటే కేవలం కాగితం కాదు. అవి మనిషి జ్ఞాపకం.

అవి మనిషి ఆలోచనకు సాక్ష్యం.

అవి మన నాగరికతకు భౌతిక ఆనవాళ్లు.

ఏఐ భవిష్యత్తును నిర్మించాలి. కానీ ఆ భవిష్యత్తును నిర్మించే క్రమంలో మానవజాతి గతాన్ని ధ్వంసం చేసే హక్కు దానికి ఉండకూడదు.

**చివరగా నేను అడగదలచుకున్న ప్రశ్న ఇదే**

మానవుడు వేల సంవత్సరాలు కష్టపడి సృష్టించిన జ్ఞానాన్ని ఏఐ అభివృద్ధి కోసం ఉపయోగించడం పురోగతి కావచ్చు. కానీ అదే జ్ఞానానికి భౌతిక రూపమైన పుస్తకాలను నాశనం చేయడం కూడా పురోగతేనా?

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది ఏఐ కాదు—వాటిని అనాలోచితంగా లేదా వ్యాపార కుట్రపూరిత లాభాల కోసం నాశనం చేస్తున్న మనిషే.

GUEST COLUMN

# విదేశీ మోడల్స్ అనుకరణ కాదు... స్వదేశీ విద్యలో లోపాలు సవరిస్తే మేలు



- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
ramkishore.1504@gmail.com

మన రాజకీయ నాయకులు, కొందరు అధికారుల బృందం ఇంగ్లండ్, అమెరికా ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, జర్మనీ వంటి దేశాల విద్యా వ్యవస్థలను అధ్యయనం చేయడానికి కొందరు ఉపాధ్యాయులు విదేశీ పర్యటనలు చేస్తూ ఉంటారు .అది తప్పు కాదు. ఇటీవల మన మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ బృందం కూడా వివిధ దేశాల్లో పర్యటించి ఒక సమగ్రమైన నివేదికను మన తెలంగాణా ప్రభుత్వానికి సమర్పించింది. ప్రపంచంలో విద్యా రంగం ఎటువైపు పయనిస్తుందో తెలుసుకోవడం అవసరమే. కానీ, ఒక మౌలిక ప్రశ్న మాత్రం తప్పక అడగాలి. మంచి బోధనా పద్ధతులు విదేశాల్లోనే ఉన్నాయా? భారతదేశానికి స్వంత విద్యా ఆలోచన, అనుభవం, ప్రయోగాలు చేసిన అనుభవాలు, వారు చేసిన విలువైన సూచనలు, సలహాలు లేవా? కొఠారి కమిషన్ నివేదిక మొదలుకొని ఆకునూరి మురళీ వరకు అనేక విద్యా రంగాన్ని మెరుగుపర్చటానికి అనేక విలువైన సూచనలు చేశారు. ముందు వాటిని అమలు చేయకుండా? మరోసారి తెలంగాణ ముఖ్య మంత్రి విద్యా అభివృద్ధి కోసం మరోసారి విదేశీ పర్యటనలు అవసరమా? కేవలం ఇలా విదేశీ నమూనాలను పరిశీలించడం ఒక విషయం; వాటిని యథాతథంగా దిగుమతి చేసుకోవడం మరో విషయం.



విద్యా వ్యవస్థను ఒక దేశం నుంచి మరో దేశానికి కాపీ చేయలేం. ఎందుకంటే విద్య అనేది కేవలం తరగతి గదిలో ఉపయోగించే బోధనా సాంకేతికత కాదు. అది ఆ దేశ సామాజిక నిర్మాణం, భాషలు, సంస్కృతి, ఆర్థిక అసమానతలు, కుటుంబ వ్యవస్థ, ఉపాధి అవకాశాలు, ప్రజాస్వామ్య విలువలు, పిల్లల జీవన అనుభవాలతో ముడిపడి ఉంటుంది. ఫిన్లాండ్‌లో పనిచేసిన ఒక విధానం భారతదేశంలోని గ్రామీణ పాఠశాలలో అదే ఫలితాన్ని ఇస్తుందని భావించడం ఎంత అవాస్తవమో, భారతీయ విద్యా వేత్తల అనుభవాలను,సూచనలనూ, అన్నింటినీ తక్కువ చూపుతో అమలు చేయకుండా పక్కన పెట్టడం కూడా అంతే తప్పు.

ప్రపంచ విద్యా ఆలోచనలను పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతుంది. జాన్ డ్యూయీ ప్రతిపాదించిన "చేసి నేర్చుకోవడం" అనే అనుభవాత్మక విద్య, మరియా మాంటిస్సోరి రూపొందించిన బాలకేంద్రిత పద్ధతి, రూసో ప్రతిపాదించిన ప్రకృతి ఆధారిత అభ్యసనం, ప్లేటో చెప్పిన నైతికసామాజిక విద్య ఇవన్నీ నేటికీ ప్రాసంగికమే. జాన్ డ్యూయీ దృష్టిలో అనుభవం లేకుండా విద్య నిర్జీవమైన సమాచారంగా మిగిలిపోతుంది. "చేసి నేర్చుకోవడం" అనేది కేవలం పిల్లలతో ఏదో పని చేయించడం కాదు, ఆ అనుభవాన్ని ఆలోచన, పరిశీలన, సమస్య పరిష్కారంతో అనుసంధానించడం.

అయితే భారతదేశం కూడా విద్యా తత్వంలో పేద దేశం కాదు. స్వామి వివేకానంద "మనిషిని నిర్మించే విద్య"ను ప్రతిపాదించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రకృతి, కళ, సంగీతం, స్వేచ్ఛా ఆలోచనలను విద్యలో భాగం చేశారు. మహాత్మా గాంధీ 'నయీ తాలీం' ద్వారా విద్యను శ్రమ, ఉత్పత్తి, స్వావలంబనతో అనుసంధానించాలన్నారు. శ్రీ అరబిందో శరీరం, మనస్సు, అంతరంగ వికాసాన్ని కలిపిన సమగ్ర విద్యను ప్రతిపాదించారు. జిడ్డు కృష్ణమూర్తి భయరహిత విద్యను, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విలువలు హేతుబద్ధతల సమన్వయాన్ని, డా. జాకీర్ హుస్సేన్ సామాజిక బాధ్యతతో కూడిన విద్యను ముందుకు తెచ్చారు. గిజుభాయ్ బదేకా బాలల సహజ ఆసక్తి, ఆట, కథల ద్వారా అభ్యసనకు ప్రాధాన్యం ఇచ్చారు.

అంటే మన విద్యా వేత్తలకు ఆలోచనలు లేవని కాదు. మన ఆలోచనలను వ్యవస్థగా మార్చే రాజకీయ సంకల్పం, సంస్థాగత సామర్థ్యం, నిరంతర పెట్టుబడి లోపించాయి.

ఇదే అసలు సమస్య. విద్యా విధానాన్ని మార్చడం కంటే విద్యను అమలు చేసే సంస్థలను బలోపేతం చేయడం ముఖ్యమైనదిగా గుర్తించాలి.

**విద్యా రంగంలో అసలు సమస్యలు ఏమిటి?**

తాజాగా పార్లమెంటరీ కమిటీ వెల్లడించిన వివరాలు దీనికి తీవ్ర ఉదాహరణ. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి, ఎన్‌సీఈఆర్‌టీ లో 2,844 మంజూరైన పోస్టులకు 1,248 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా 1,596 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే 56 శాతం కంటే ఎక్కువ పోస్టులు ఖాళీ. కేంద్ర మాధ్యమిక విద్యా మండలి( సీబీఎస్‌ఈ) లో 2,117 పోస్టులకు 933 ఖాళీలు, అంటే 44 శాతం.

ఇలాంటి పరిస్థితిలో ప్రపంచస్థాయి పాఠ్యాంశాలు, కొత్త బోధనా నమూనాలు రూపొందిస్తామని చెప్పడం ఎంతవరకు ఫలిస్తుంది? విద్యా విధానానికి మేధో నాయకత్వం వహించాల్సిన సంస్థలే సిబ్బంది కొరతతో ఉంటే, పాఠశాలల్లో కొత్త బోధనా సంస్కృతి ఎలా ఏర్పడుతుంది?

ఇంకా పెద్ద సమస్య ఉపాధ్యాయుల తయారీ. తెలంగాణలో ఉపాధ్యాయ విద్యా సంస్థల్లో తీవ్రమైన అధ్యాపక కొరత ఉన్నట్లు అందుబాటులో ఉన్న విధాన పత్రాలు సూచిస్తున్నాయి; డీఐఈటీలు, ఎస్‌సీఈఆర్‌టీ వంటి సంస్థల్లో ఖాళీలు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ఒక నివేదిక ప్రకారం తెలంగాణలో మంజూరైన 286 ఉపాధ్యాయ విద్యావేత్తల పోస్టుల్లో కేవలం 16 మాత్రమే భర్తీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేంద్ర విద్యాశాఖ పత్రాల్లో కూడా ఉపాధ్యాయ విద్యా సంస్థలు, ఎస్‌సీఈఆర్‌టీలో గతంలోనే భారీ ఖాళీలు నమోదయ్యాయి.

అందువల్ల ప్రశ్న "ఫిన్లాండ్ పద్ధతి కావాలా? భారతీయ పద్ధతి కావాలా?" అన్నది కాదు. ప్రపంచంలోని ఉత్తమ ఆలోచనలను భారతీయ వాస్తవికతతో ఎలా సమన్వయం చేయాలి? అన్నదే అసలు ప్రశ్న.

మన పాఠశాలల ప్రస్తుత పరిస్థితి కూడా ఇదే చెబుతోంది. ఎఎస్ఈఆర్ 2024 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో మూడో తరగతి పిల్లల్లో రెండో తరగతి స్థాయి పాఠ్యాన్ని చదవగలిగినవారు 23.4 శాతం మాత్రమే; 2022లో ఇది 16.3 శాతం. ఐదో తరగతిలో రెండో తరగతి స్థాయి పాఠ్యాన్ని చదవగలిగినవారు 44.8 శాతం. మూడో తరగతి పిల్లల్లో ప్రాథమిక తీసివేత చేయగలిగినవారు ప్రభుత్వ పాఠశాలల్లో 27.6 శాతం మాత్రమే.

ఈ గణాంకాల ప్రకటన ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలు విఫలమయ్యాయని చెప్పడం కాదు. వాస్తవానికి 2022తో పోలిస్తే 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో నేర్చుకునే స్థాయిల్లో గణనీయమైన మెరుగుదల కనిపించింది. కానీ అదే సమయంలో చదవడం, అర్థం చేసుకోవడం, గణితాన్ని ఉపయోగించడం వంటి పునాది నైపుణ్యాలు ఇంకా కోట్లాది పిల్లలకు అందలేదనే హెచ్చరికను కూడా ఈ గణాంకాలు ఇస్తున్నాయి.

కాబట్టి "ఆనందదాయక బోధన", "ఆటల ఆధారిత అభ్యసనం", "విద్యార్థి కేంద్రిత విద్య" అనే పదాలను ప్రభుత్వ ఉత్తర్వుల్లో రాయడం సరిపోదు. ఒక ఉపాధ్యాయుడికి ప్రతి తరగతిలో 40-50 మంది పిల్లలు ఉంటే, బోధనా సామగ్రి లేకపోతే, నిరంతర శిక్షణ లేకపోతే, ఖాళీ పోస్టులు భర్తీ కాకపోతే, బోధనేతర ఇతర పరిపాలనా పనులతో ఉపాధ్యాయుడి సమయం గడిచి పోతే... విద్యార్థి కేంద్రిత బోధన కాగితంపైనే ఉంటుంది.

విద్యపై పెట్టుబడి కూడా ఇదే స్థాయిలో కీలకం. 1964-66 కొఠారి కమిషన్ విద్యపై జాతీయ ఆదాయంలో 6 శాతం ఖర్చు చేయాలని సూచించింది. అదే లక్ష్యాన్ని 1968 విద్యా విధానం, 1986 విధానం, 2020 జాతీయ విద్యా విధానం కూడా పునరుద్ఘాటించాయి. అయినప్పటికీ ఎన్ఈపీ 2020 సమయంలో కేంద్రరాష్ట్రాలు కలిసిన విద్యా వ్యయం సుమారు 4.43 శాతం జీడీపీ వద్దే ఉందని విధానం స్వయంగా పేర్కొంది. తాజా యునెస్కో గణాంకాల ప్రకారం 2026లో భారతదేశ విద్యా వ్యయం జీడీపీలో 4.1 శాతం, మొత్తం ప్రభుత్వ వ్యయంలో విద్య వాటా 14.2 శాతంగా ఉంది; అంతర్జాతీయంగా సూచించిన 15 శాతం ప్రభుత్వ వ్యయ ప్రమాణం కంటే ఇది తక్కువ.

కొఠారి కమిషన్ ప్రతిపాదించిన కామన్ స్కూల్ వ్యవస్థను మళ్లీ చర్చకు తీసుకురావాల్సిన సమయం వచ్చింది. కులం, మతం, ఆర్థిక స్థాయి, ప్రాంతం ఆధారంగా పిల్లలు వేర్వేరు విద్యా ప్రపంచాల్లో పెరుగుతున్నప్పుడు "భిన్నత్వంలో ఏకత్వం" పాఠ్య పుస్తకంలోని నినాదంగా మాత్రమే మిగులుతుంది. కొఠారి కమిషన్ సామాజిక, జాతీయ సమైక్యత కోసం కామన్ స్కూల్ వ్యవస్థను జాతీయ లక్ష్యంగా ప్రతిపాదించింది.

నెల్సన్ మండేలా చెప్పిన "విద్య ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం" అనే ప్రసిద్ధ భావనను గుర్తుచేసుకోవాలి. కానీ ఆ ఆయుధాన్ని తయారు చేసేది పాఠ్య పుస్తకం మాత్రమే కాదు...ఉపాధ్యాయుడు, పాఠశాల వాతావరణం, గ్రంథాలయం, ప్రయోగశాల, శిక్షణ, పరిశోధన, సమాన అవకాశాలు, ప్రభుత్వ పెట్టుబడి కలిసి తయారు చేస్తాయి. అందుకే విదేశీ పర్యటనలు ఆపాలని కాదు.

వాటి ప్రయోజనాన్ని మార్చాలి. ఫిన్లాండ్ నుంచి ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని, సింగపూర్ నుంచి ఉపాధ్యాయ శిక్షణను, జపాన్ నుంచి సహకార పాఠశాల సంస్కృతిని, జర్మనీ నుంచి వృత్తి విద్యను, వియత్నాం నుంచి ప్రాథమిక విద్యలో క్రమశిక్షణను నేర్చుకోవచ్చు. కానీ వాటిని భారతీయ భాషలు, గ్రామీణ వాస్తవాలు, సామాజిక వైవిధ్యం, రాజ్యాంగ విలువలు, స్థానిక జ్ఞానం, ఆర్థిక అసమానతలకు అనుగుణంగా మలచాలి.

విదేశాల్లో మంచి విద్యా పద్ధతులు ఉన్నాయా? తప్పకుండా ఉన్నాయి. భారతదేశంలో లేవా? ఇంకా ఎన్నో ఉన్నాయి. మన వైఫల్యం ఆలోచనల కొరత ఎంత మాత్రం కాదు. ఆలోచనలను తరగతి గదికి చేర్చే వ్యవస్థను నిర్మించకపోవడమే. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా సిద్ధాంతాలు మారకుండా, కనీసం 15-20 సంవత్సరాల దీర్ఘకాలిక జాతీయ విద్యా ఒప్పందం, భారీ ప్రభుత్వ పెట్టుబడి, ఉపాధ్యాయ నియామకాలు, నాణ్యమైన ఉపాధ్యాయ విద్య, బలమైన ఎన్‌సీఈఆర్‌టీ, ఎస్‌సీఈఆర్‌టీ వ్యవస్థ, కామన్ స్కూల్ దిశ, స్థానిక ప్రయోగాలకు స్వేచ్ఛ, ఇవన్నీ కలిసినప్పుడే తరగతి గది నిజమైన సంస్కరణకు కేంద్రంగా మారుతుంది. చివరిగా

పిల్లలకు కొత్త పేర్లతో పాత విద్యను అందించడం సంస్కరణ కాదు. పిల్లల ఆలోచనను మార్చే తరగతి గదిని నిర్మించడమే అసలైన విద్యా సంస్కరణ.ఇప్పుడు జన్‌జీ , కాక్రోచ్ జనతాపార్టీ నాయకులు, యువత కోరేది కూడా అదే.గ్రామీణ పాఠశాలలను పునరుద్ధరించండి, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడండి.కనీస మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించండి. ఇంత వరకు మన విద్యా తత్త్వవేత్తలు, విద్యా కమిషన్లు సూచనలు, సలహాలు పాటించండి. ఆ తర్వాత ఇతర విషయాల గురించి ఆలోచించడం మంచిది. ఉన్న మరో రెండున్నర సంవత్సరాల సమయాన్ని ఈ విషయంలో సద్వినియోగం చేసుకుంటే మన విద్యా వ్యవస్థ కు మేలు చేసినట్లే.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.